# గడ్డితినే మనుష్యులు

## — పాలకూర సీతాలత

నోటిముందు పడేసిన తిండిని ఒకసారి చూసిన రాముడు నిట్టూర్చాడు. "పెడుతున్న తిండి ఎంత? చేయించుకుంటున్న చాకిరీ ఎంత?" అని వాపోయాడు.

ఆదేమీ పట్టనట్లు ముందు పెట్టిన తిండిని నమిలేస్తున్న భీముని వంక చూసి అతన్ని పిలిచాడు.

"ఈ తిండితో నీ కడుపు నిండుతోందా? యజమాని మీద కోపం రావటంలేదూ?" అడిగేడు రాముడు.

నములుతున్న గడ్డి పూర్తిగా మింగేదాకా ఆగాడు భీముడు. ఒకసారి రంకెవేశాడు.

"మనల్ని నాగలికి కట్టి చచ్చేటట్టు పొలం దున్నిస్తూ లాభం పొందుతున్న మనిషికి మన కడుపు నింపాలన్న బుద్ధిలేదూ?" రాముడు మండిపడుతున్నాడు.

"ఎందుకలా అలా ఆవేశపడతావ్ రాముడూ? ఇన్నాళ్ళూ మన యజమాని మనకు లోపం చేశాడా? ఈమధ్యే ఆ లోపం చేస్తున్నాడంటే కారణం వుంది తెలుసా?" అడిగేడు భీముడు.

చెప్పమన్నట్లు చూశాడు రాముడు.

"మన యజమాని ఎవరితోనో చెప్పుకుని వాపోతుంటే విన్నాను. ఈమధ్య అసలు గడ్డి దొరకటంలేదట. ఎంత సొమ్ము పెట్టినా అసలు లభించడం కష్టంగా వుందట. ఆవుల్నీ, గేదెల్నీ, ఎద్దుల్నీ అర్ధాకలితో కడుపుమంట పెడుతున్నందుకు చాలా బాధగా వుందని అంటుంటే విన్నాను..." భీముడు అన్నాడు.

"మన ఎడ్ల విషయంలోనే అలా ప్రవర్తిస్తున్నాడా లేక ఆవుల విషయంలో కూడా అంతేనా?" రాముడి సందేహం.

"సీతని అడిగి చూడు..." అన్నాడు భీముడు.

పక్క కొట్టంలో వున్న సీతను పిలిచాడు రాముడు. ఈమధ్య యజమాని తిండి సరిగ్గా పెడుతున్నాడా లేదా అని అడిగేడు. సీతకూడా బాధగా అర్ధాకలితో వుంటున్న విషయం చెప్పింది.

"చెప్పానుగా, అసలు గడ్డి దొరకటంలేదు. ఎవరు మాత్రం ఏం చేస్తారు?" అన్నాడు భీముడు.

"అంత సడన్‌గా గడ్డికి కొరత ఎందుకు ఏర్పడిందో" భీముడన్నాడు.

"తెలియదు...కానీ అధికంగా గడ్డి ఎలా పెంచాలి అనే విషయంమీద ఈ మానవులు ఎందుకు రీసెర్చి చెయ్యటంలేదు? రైతులు రాసుకునేందుకు వీలుగా పొలం పనులు కార్యక్రమంలో ఈ ఆకాశవాణివారు 'గడ్డికై అధికోత్పత్తి' అని కార్యక్రమాలు ఎందుకు ప్రసారం చెయ్యరు....?" వాపోయింది సీత.

అది పశువులకొట్టం అనీ; రాముడు, భీముడు ఎద్దులనీ; సీత ఆవు అనీ ఇంకా విడిగా చెప్పక్కర్లేదనుకుంటాను. అది భూస్వామి భజగోవిందంగారి పశువులశాల.

"ఈ విషయంలో ఒక్కసారి భజగోవిందం గారితో మాట్లాడుదామా?" రాముడు అన్నాడు.

"ఎలాగ? వాళ్ళ భాష మనకి అర్ధమవుతుంది గానీ మన భాష వాళ్ళకి అర్ధంకాదు గదా" అంది సీత.

"ఇలా అయితే నెలరోజుల్లో చచ్చిపోతాం. ఏదో దారి చూడాలి ..." అన్నాడు రాముడు.

ఒక నిమిషం ఆలోచించి సీత అంది—

"మన భాష అర్ధం చేసుకోగలిగేది ఆ గోపాలుడు శ్రీకృష్ణమూర్తి ఒక్కడే. రాత్రి ఆయన దగ్గరకు వెళ్ళి మన కష్టాలు చెప్పుకుందాం. ఆయన ఏదో దారి చూపించక పోడు...."

"నిజమే! రాత్రి అందరూ నిద్రపోయాక మనం ఆ వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్దాం. ఆయన మన కష్టాలు తీరుస్తాడు. ఈ తిండి కరువు రూపుమాపుతాడు...." భీముడు కూడా 'సై' అన్నాడు.

"అయితే మిగతా అందరికీ ఈ విషయం చెప్పాలి. అందర్నీ సిద్ధంగా వుండమనాలి. అర్ధరాత్రి అవుతూనే అందరం స్వామి ఆలయంకి వెళ్ళిపోదాం...." రాముడిలో ఎంతో ఉత్సాహం.

సీత, భీముడు కబురు అందరికీ అందించడానికి వెళ్ళారు. అందరిదీ ఒకే సమస్యకనుక గుడికి వెళ్ళడానికి ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు. పైగా సంతోషించారు.

ఆ రాత్రి చంద్రుడివంకా, నక్షత్రాలవంకా

**ఈనాడు మానవుడు చేస్తున్న దారుణాలు మీకు స్పష్టంగా చూపుతాను. మీ ఆత్మలన్నిటినీ నాతో తీసుకుని మీకు కొన్ని సంఘటనలు ఈ రాత్రే చూపిస్తాను. ఆ సంఘటనలు పగలు జరిగినా మీకు తెలియడం కోసం వాటిని ఇప్పుడే మీ కళ్ళముందు చూపిస్తాను.**


Nagarjuna

చూస్తూ ఎప్పుడు అర్ధరాత్రి అవుతుందా అని ఎదురుచూసి, ఆ సమయం కాగానే రంకెవేసి అందర్నీ లేపాడు భీముడు. దొడ్డి తలుపు వేసి వున్నందున గోడని పడగొట్టి బైటకు వెళ్ళ దారి చేశా. రాముడు సీత ఉత్సాహంగా అందర్నీ నడగట్టిం అందరూ కల్వి రోడ్డు ఎక్కారు. అయిను నిమిషాల్లో గుడి చేరారు

"కృష్ణా కృష్ణా" అరిచింది సీత.

"వేణుగోపాలా! వేణుగోపాలా" అరిచాడు రాముడు.

చిరుదరహాసంతో, చేతిలో మురళితో, శిఖిపింఛమౌళి అయి ఆ నోరులేని పశువుల ముందు ప్రత్యక్షం అయ్యాడు ఆ శ్రీకృష్ణుడు.

"ప్రభూ మా సమస్యలు గుర్తించవా? ఒక దారి చూపించవా!" దీనంగా వాపోయాడు భీముడు

"అసలు ఇన్నాళ్ళూ లేనిది, ఈ కొత్తగా గడ్డి దొరకని సమస్య ఎందుకు పుట్టింది?" కొంచెం ఆవేశంగా అడిగేడు రాముడు. కుడిచెయ్యి ఎత్తి దీవించి—

"ఆవేశపడకు రాముడూ ఈ మధ్య మనుషులు కూడా గడ్డితినడం ఆరంభించారు. అందుకే మీకు గడ్డికొరత ఏర్పడింది. ఉత్పత్తి అంతే వుంది. పంచుకునేవాళ్ళు ఎక్కువైతే కొరత రాదా మరి?" అన్నాడు శ్రీకృష్ణుడు.

"అదేమిటి? మానవులకు వేరే ఆహారం వుండగా వాళ్ళకి గడ్డి ఎందుకు అవసరం వచ్చింది? వాళ్ళకి మా పొట్టే కొట్టాలనిపించిందా?" సీత అంది.

"ఈనాడు మానవుడు చేస్తున్న దారుణాలు మీకు స్పష్టంగా చూపుతాను. మీ ఆత్మలన్నిటినీ నాతో తీసుకుని, మీకు కొన్ని సంఘటనలు ఈ రాత్రే చూపిస్తాను ఆ సంఘటనలు పగలు జరిగినా మీకు తెలియడంకోసం వాటిని ఇప్పుడే మీ కళ్ళముందు చూపిస్తాను ముందు సమస్యకు కారణం తెల్సుకోండి దాన్ని ఎల రూపుమాపాలో తర్వాత చూదాం" శ్రీకృష్ణుడు అలా అని ఆ గోవుల ఆత్మలు తనతో తీసుకుని కొన్ని సంఘటనలు వాటికి చూపించేడు. ఆ సంఘటనలు పశుతుల్యులైన మానవులే హీరోలుగా వున్నవి.

* * *

## సంఘటన-1

స్థలం : హౌరా ప్లాట్‌ఫారం.

పాత్రలు : శంకరం, గిరిజ, రైల్వే కండక్టర్.

హౌరాస్టేషన్‌లో ప్లాట్‌ఫారం నెం. 8 చాలా బిజీగా వుంది. మద్రాసు వెళ్ళే కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఆగివుంది. ఇంకో అర గంటలో బయలుదేరుతుంది.

శంకరం ఆ ప్లాట్‌ఫారంమీద హడావుడిగా కండక్టర్ చుట్టూ తిరుగుతున్నాడు. అతనికి మద్రాసుదాకా రెండు బెర్తులుగానీ కనీసం రెండు సీట్లుగానీ కావాలి. మామూలు కాసులో తను వెళ్ళలేడు. కారణం అతని భార్య గిరిజ నెలలు నిండి వుండటమే మామగారింట్లో వంట్లో బాగోలేదని టెలిగ్రాం రావడంతో సడన్‌గా బయలుదేరవల్సి వచ్చింది. అందుకే ముందుగా రిజర్వేషన్ చేయించుకోలేకపోయాడు.

రైల్వే కండక్టర్ చుట్టూ "చాలా అవసరం సార్, ప్లీజ్, రెండు బెర్తులు...." అని ప్రతి



మార్పు

"ఉద్యోగం వచ్చాక చాలా మారిపోయావురా?" అన్నాడు హరి గిరితో.

"అవునా? నిరుద్యోగంలో ఉద్యోగంకోసం తిరిగి చాలా అలసిపోయాను. ఇప్పుడు రెస్ట్ తీసుకుంటున్నా..." చెప్పాడు గిరి.

—మీరా (ఆదోని)

ఆట

—సుభాని



మాటుతున్నాడు అవసరం అలాంటిది తనొక ఫర్మ్‌కి మేనేజర్ అని, మూడువేల జీతం అనీ అన్న విషయం మర్చిపోయి ఆ కండక్టర్ కాళ్ళు పట్టుకుందుకైనా సిద్ధం అయ్యాడు అవును, ఏం చేస్తాం? స్థానబలిమి కానీ తన బలిమి కాదుగా. వరాలిచ్చే పరమాత్ముడిలా చిద్విలాసంగా నవ్వుతున్నాడు కండక్టర్. బిచ్చగాడ్ని చూసి చీదరించుకునే లక్షాధికారిలా "లేవు.... లేవు. ఖాళీలు లేవు. నన్ను విసిగించకండి. పొండి" అంటూ కసురుకుంటున్నాడు చుట్టూ చేరినవాళ్ళని. కొందరు ముఖం చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయినా శంకరంలాంటి ఒకళ్ళిద్దరు వికమార్కులు మాత్రం పట్టువిడవకుండా "ప్లీజ్" అని తిరుగుతున్నారు

ఆ తర్వాత శంకరం మెదడులో మెరుపు మెరిసింది.

"సార్. ఎంతయినా సరే, మీ కష్టం ఉంచుకోను.... రెండు బెర్తులు" అంటూ పర్సులో చిల్లర లేకపోవడంతో యాభయి కాగితం కండక్టర్ చేతిలో వుంచాడు.

యుద్ధంలో విజయం వరించిన దుర్యోధనుడిలా నవ్వి ఒకసారి చార్టు చూసి శంకరం దగ్గర్నుంచి టిక్కెట్లు తీసుకుని వెనకాల ఏదో రాసి "ఫలానా కంపార్ట్‌మెంట్.... ఫలానా బెర్తులు...వెళ్ళండి" అన్నాడు.

శంకరం గబగబ కంపార్ట్‌మెంట్ వెతికి సీట్లో సామాన్లు వుంచి భార్యను తీసుకువెళ్ళి కూర్చోబెట్టాడు. సెటిలయ్యారు. ఆ తర్వాత ఇద్దరు టీ త్రాగారు. అరటిపళ్లు కొన్నాడు దారిలోకి.

రైలు బయలుదేరింది, కండక్టర్ వచ్చాడు.



**కాకా**

"ఆంధ్రాలో కాకులు కాకా అంటాయి. మరి కేరళలోనూ మద్రాసులోను కూడా కాకా అనే అంటాయి. భాష వేరైనా కూతమారదా నాన్నా?" అడిగాడు రవి.

"కాకా పట్టే జాతి ఎక్కడున్నా అలాగే వుంటుంది. ఆలిండియా అధికార భాష అది...." చెప్పాడు శ్రీనివాసరావు.

—కుసుమశ్రీ (మాచెర్ల)

ఒక్కొక్కళ్ళ దగ్గరికీ వచ్చి చెక్ చేసుకుంటున్నాడు

అతనికి యాభయిరూపాయలు ఇచ్చినట్లు, చిల్లర తీసుకోవల్సినట్లు గుర్తొచ్చి అతనికోసం ఎదురుచూసేడు శంకరం.

కండక్టర్ వచ్చి శంకరం టిక్కట్ల మీద టిక్కుకొట్టి వెళ్ళిపోతుంటే శంకరం అడిగేడు.

"సార్ యాభయి రూపాయలు ఇచ్చేను చిల్లర తిరిగి ఇస్తారా?"

"ఓ మర్చిపోయాను" అంటూ కండక్టర్ నిర్లక్ష్యంగా జేబులోంచి పది రూపాయలు తీసి ఇచ్చాడు. ఇంకా ఇస్తాడేమో అనుకున శంకరం ఆశలు వమ్ము చేస్తూ ముందుకు నడిచాడు.

"అదేమిటండీ. రెండు బెర్తులకీ నలభయి రూపాయలా:" ఆశ్చర్యపోయాడు.

"ఇది సీజను కాదు కనుక. ఒక్కొక్క బెర్త్ ముప్పయి రూపాయలు పలికిన రోజులు ఉన్నాయి బహుశా మొదటిసారి ప్రయాణం చేస్తున్నారేమో" వ్యంగ్యంగా అని ముందుకు వెళ్ళిపోయాడు కండక్టర్.

నోట మాటరాక వుండిపోయాడు శంకరం 'ఎంత దారుణం' అనుకున్నాడు వెళ్తున్న కండక్టర్‌లో శంకరం కళ్ళకి రోడ్డు పక్కన కూర్చుని ముష్టి అడుక్కునే కుష్టు బిచ్చగాడు కనిపించాడు

## సంఘటన-2

స్థలం: విజయవాడలో ఒక ఆఫీసులో లోన్స్ సెక్షన్

పాత్రలు: రాజారావు, పోలయ్య, సుబ్రమణ్యం.

రాజారావు దిగులుగా ఆ సెక్షన్ చుట్టూ తిరుగుతున్నాడు. అతను పెట్టిన లోనుకాగితం ఎక్కడుందో ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. ఆ సాయంత్రానికల్లా లోను తాలూకు డబ్బు చేతిలో పడి తీరాలి. లేకపోతే అతడి కూతురు జీవితం అన్యాయం అయిపోతుంది. కూతురి పెళ్ళి కుదిరింది. ఆ పిల్లాడి తండ్రి ఎట్టి పరిస్థితులలోనైనా కట్నం డబ్బులు 25వ తేదీ సాయంత్రంకి తన చేతిలో పడాలనీ లేకపోతే సంబంధం తెగతెంపులనీ నిర్మొహమాటంగా చెప్పాడు. ఆయన ఛండశాసనుడు. తిక్క మనిషిను. ఈరోజు చూస్తే 24వ తేదీ. సొమ్ము ఈ సాయంత్రానికి అందుతుందని ఆశతో వచ్చాడు. ఇక్కడ పరిస్థితి చూస్తే కాగితం ఎక్కడుందో తెలియల్లేదు.

ఆఫీసు ప్యూను పోలయ్య రాజారావు అవస్థ గమనించాడు. ఆయన అవసరం గుర్తించాడు. అవసరంలో ఆదుకుని తీరాలని నమ్మాడు. రాజారావు దగ్గరకు వెళ్ళి క్లర్కు సుబ్రమణ్యం దగ్గరకు వెళ్ళి 'బేరం' చెయ్యమన్నాడు.

'బేరం' అంటే అర్థం కాలేదు రాజారావుకి.

అర్థం విడమర్చి చెప్పాడు పోలయ్య.

"ఇదేమి న్యాయం అయ్యా ఇదేదో గవర్నమెంటు వారు తమ తరఫు నుంచి ఇస్తున్న సొమ్ము కాదు, అందులో వాటాలు ఇయ్యటానికి ఇది నా సొమ్మే నా సొమ్ము నాకు రావడానికి ఇతరులకి వాటా పంచనా?" రాజారావు ఆశ్చర్యంగా అన్నాడు.

"సరే అయితే అలాగే అనుకొని కూర్చోండి. మీ చేతికి సొమ్ము ఎన్నిరోజుల తర్వాత అందుతుందో చూసుకోండి. వీలయినంత ఆలస్యం చెయ్యడానికి చాలా మంది ఉన్నారు ఇక్కడ. అంత తొందర లేకపోతే వెళ్ళరండి. మాదేం పోయింది?" అన్నాడు విసుగ్గా పోలయ్య.

"చాలా అర్జంటు. ఆలస్యం చెయ్యడానికి వీలులేదు" అన్నాడు ఆందోళనగా రాజారావు.

"అయితే సుబ్రహ్మణ్యం బాబు దగ్గరకు


నూతన యవ్వనం పొందండి!
సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖలాడ్జినందు ఉ.9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు
పార్కు రోడ్, గుడివాడ-521301. ఫోన్: 5226540






గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్య పథంగా మిశ్రమంచేసి తయారుచేయబడినది

నిర్మాత: శ్రీ బాలాజి ప్రొడక్ట్స్

సికిందరాబాదు 3 ఫోను ఆఫీసు 78410 ఫాక్టరీ: 74976

వెళ్లి బేరం ఆడు. వేరేదారి లేదు" అన్నాడు పోలయ్య.

అందుకు ఇష్టం లేకపోయినా కూతురి జీవితం కళ్ళముందు గుర్తుకు రాగా తన లోనలో వాటా పంచడాన్కి స్థిరపడి సుబ్రమణ్యం దగ్గరకు వెళ్లాడు. పోలయ్య కూడా వచ్చి సంగతి వివరించేడు.

సుబ్రహ్మణ్యం తల వూపి "ఎలాగా ? ఏ ఆఫీసు ? ఎప్పుడు లోనుకు అప్లయ్ చేశారు ? బోర్డు శాంక్షన్ అయ్యిందా ? ఆ కాగితంఎక్కడుందబ్బా ? అని ప్రశ్నలువేసి అరగంట తర్వాత ఒక కాగితం తీశాడు. అదే రాజారావు కాగితం. నలిగిపోయి కిరాణాకొట్లో పొట్లం కట్టుకుందుకు పనికి వచ్చేలా వుంది.

బేరం అయిపోయింది. సుబ్రమణ్యం స్వయంగా ఆ కాగితం తీసుకుని రెండుమూడు పెక్షన్లు తిరిగి ఆ తర్వాత నాలుగ్గంటలు కాకుండానే రాజారావు చేతిలో సొమ్ము పడేలా చేశాడు. ఆ తర్వాత ఎంగిలి మెతుకులు తినని కాకిలాగ, 'డబ్బు పోలయ్యకు అందచెయ్యండి'.... అని పోలయ్యని రంగంలోకి దింపాడు.

రాజారావు దగ్గర బేరం కాలూకు సొమ్ము పిలువుదోపిడీ చేసి తన భాగం వుంచుకుని మిగతా సొమ్ము సుబ్రమణ్యంకి ఇచ్చాడు.

సుబ్రమణ్యం సొమ్ము లెక్కపెడుతూ "ఇందులో అయ్యగారిక్కూడా వాటాఉంది".... అన్నాడు అంత సొమ్మూ తనే తినడంలేదని అర్థం వచ్చేలా.

"అవన్నీ నాకెందుకు ? నా వాటా నాకు అందింది" అన్నాడు పోలయ్య జేబులో తడుముకుంటూ.

ఆ తర్వాత రాజారావుని గేటువాకా సాగనంపి "మళ్ళీ పనిపడితే ఈ పోలయ్యను మరువకండి" అన్నాడు.

## సంఘటన—3

స్థలం ; ఏ ఊరైనా కావచ్చు. ఒక హాస్టల్.

పాత్రలు ; రంగడు. డాక్టరు. గున్నాధం. సరస్వతి

సరస్వతి ఉన్నట్టుండి గుండెల్లో నొప్పిఅని కొట్టుకోవడం మొదలుపెడితే భర్త గున్నాధం కంగారుపడి హాస్పటల్‌కు తీసుకువచ్చాడు అక్కడ ఓ.పి. వార్డులో ఉన్న పెద్ద క్యూలో నిలబెట్టాడు. ఆ క్యూలోనే ప్రాణం పోయేలా వుందని మూలిగింది సరస్వతి. అందరినీ బతిమాలి డాక్టరు దగరకు తీసుకువెళ్ళాడు. ఆయన ఎడ్మిట్ చేయించమన్నాడు.

వార్డులోకి వెళ్ళి "మా ఆవిడ్ని అడ్మిట్ చెయ్యమన్నారు. ఒక బెడ్ కావాలి...." అన్నాడు అదేదో వంకాయలు దొరికినంత సులభంగా దొరుకుతాయనుకొని.

"బెడ్‌లు ఖాళీలేవు. ఎప్పుడవుతాయో తెలియను..." అన్నాడు రంగడు. అక్కడి ఇంచార్జి.

"బెడ్ లేకపోతే ఎలాగ ఎడ్మిట్ చెయ్యడం ?" పైకే అనేశాడు గున్నాధం.

"నేలమీదపడుకోబెట్టు. నేనేం చెయ్యను?" రంగడు నిర్లక్ష్యంగా అన్నాడు

కోపం వచ్చింది గున్నాధంకి. ఇంతలో ఇంకొకళ్ళకి బెడ్ ఇస్తున్నాడు రంగడు.

అది చూసి మరింత కోపం వచ్చింది.

"ఏమిటీ అన్యాయం ?" అన్నాడు.

"అన్యాయంలేదు- అది అంతే. ఊరికే గొంతుచించుకుంటే బెడ్‌లురావు. మా జేబుని నింపితే వస్తాయి. ఏ నాడూ ఈ హాస్పిటల్‌కి వచ్చినట్లులేదే ?" అన్నాడు రంగడు తన మామూలు ధోరణిలో.

అటు చూస్తే సరస్వతి మూలుగు ఎక్కువైంది. ఇటు చూస్తే రంగడి పిలుగు ఎక్కువైంది. ఇక తను తగ్గిపోవడంరైటనుకున్నాడు గున్నాధం. 'ఎంత ?' అన్నాడు.

చెప్పాడు రంగడు. వెంటనే ఆ సొమ్ము చేతులుమారింది.

రంగడి ముఖంలో చిర్నవ్వు. ప్రసన్నత.

"రండి !.... ఆమెను జాగ్రత్తగా తీసుకు రండి... బెడ్ ఇస్తాను...." అని ముందుకునడిచాడు రంగడు.

మొత్తానికి సరస్వతికి బెడ్ దొరికింది.

ఆ తర్వాత డాక్టరు ఆమెని పూర్తిగా పరీక్షించేడు.

"ఈమెకు అర్జంటుగా ఆపరేషన్ చెయ్యాలి...." అన్నాడు డాక్టరు.

"దాందేముంది ? చేసెయ్యండి అయితే" అన్నాడు గున్నాధం ఈజీగా.

డాక్టర్ రంగడికేసి చూశాడు. రంగడు గున్నాధం వీపు గోకాడు.

"ఆపరేషన్ అంటే అదేదో సెపరేషన్ లాగ అంత తేలిగ్గా అనేశావేంటి ? డాక్టర్‌గారా కత్తి ముట్టుకుందుకు వెయ్యి రూపాయలు తీసుకుంటారు. సిద్ధమేనా ?...." అన్నాడు రంగడు.

"అదేమిటి ? ఇక్కడ ఉచిత వైద్యం జరగాలికదా " అన్నాడు గున్నాధం.

ఆ మాట విని డాక్టర్‌కి కోపం వచ్చింది.

"ఆలోచించుకో..." అని బైటకు వెళ్ళిపోయాడు.



**పక్షాలు**

అది తెలుగు క్లాసు.


"పక్షములు ఎన్ని ? అవి ఏవి ?" అడిగారు తెలుగు మాష్టారు, గోపీని.

"రెండు; అధికార పక్షం, ప్రతిపక్షం...." చెప్పాడు గోపి.

—ఎన్. సత్యనారాయణ (గడసాం)

ఏడుపెందుకు?

—మల్లిక్





ఎందుకు

"ధరలు ఎందుకు పెరుగుతాయిరా?" అడిగాడు ఆనంద్, గోవిందుని.

"ఏము.డీ? జీతాలు పెంచడం కోసం ..." చెప్పాడు గోవిందు

—మీరా (ఆదోని)

ఇటు చూస్తే సరస్వతి గుండెలు పట్టుకుని గట్టిగా మూల్గుతోంది.

"బాబోయ్ .." అని అరుస్తోంది. ఆ అరవి నప్పుడల్లా గుర్నాధం గుండెలు బరువవుతు న్నాయి. రంగడు గుర్నాధం వీపు గట్టిగా గోకడం మొదలు పెట్టాడు 'అవతల పేషంటు స్థితి అలావుంటే ఇంతగా ఆలోచిస్తావు ఏమిటి?' అన్నాడు.

వెయ్యి రూపాయలు ఎలాగ తేవాలా అని ఆలోచిస్తున్నాడు గుర్నాధం.

సరస్వతి రవ్వల నెక్లసు గుర్తొచ్చి గుండె దిటవు పడింది.

"బాబూ! డాక్టరుతో చెప్పు ఆపరేషన్‌కి అన్నీ సిద్ధం చెయ్యమను. డబ్బు తీసుకుని గంటలో వస్తాను...." అన్నాడు రంగడితో.

"నువ్వు పడుకో ఈ టాబ్లెట్ వేసుకుంటే కొంచెం బాధ తగ్గుతుందట. నేను ఇప్పుడే ఒకగంటలో వస్తాను ..." అని బైటకు పరుగు తీశాడు గుర్నాధం.

రంగడు కూడా వెళ్ళాడు డాక్టర్‌కి కబురు చెప్పడానికీ, ఆపరేషన్‌కి సిద్ధం చెయ్యడానికీ.

## సంఘటన - 4

స్థలం ఒక కాలేజీ.

పాత్రలు: వీరభద్రం, శోభనాద్రి, నారాయణ.

"మా వాడి సంగతి తేలిందా?" అడిగేడు వీరభద్రం.

"చాలా కష్టం అండీ! మార్కులు చాలా తక్కువ వచ్చాయి. ఏరకంగా సీటు ఇయ్యాలో తెలియడంలేదు...." అన్నాడు కాలేజీ ప్రిన్సిపాల్ శోభనాద్రి.

"అలా అంటేకాదు. వాడికి సీటొచ్చి తీరాలి. ఎంత ఖర్చు అయినాసరే" ఏళ్ళ యంగా అన్నాడు వీరభద్రం.

"సరే! మామూలు డొనేషన్ 20 వేలూ కాక మరో 10 వేలు ఇచ్చేయండి. ఎలాగోలా పని అయ్యేలా చేస్తాను..." అన్నాడు శోభనాద్రి.

ఆ రకంగా వీరభద్రం కొడుకు నారాయణ ఇంజనీరింగ్‌లో చేరడం జరిగింది. అందుకు తను చేసిన ప్రయత్నం అంతా మర్చిపోయి నట్లుగా "మా వాడికి ఇంజనీరింగ్‌లో సీట్ వచ్చింది" అంటూ వీరభద్రం మీసం మెలివేస్తూ అందరికీ చెప్పాడు.

ఇంజనీరింగ్‌కోర్సు అంత తేలిగ్గా కనిపిం లేదు నారాయణకి. అందులోనూ స్టాండర్డు లేకుండా అత్తెసరు మార్కులతో ప్యాసయ్యి వచ్చాడాయె. అందుకే చదువు కష్టంగావుందని చెప్పాడు తండ్రితో.

"నీకు డిగ్రీ వచ్చి తీరుతుంది ప్రతి సంవ త్సరం నువ్వు పరీక్షలు ప్యాసు అయ్యేలా నేను చేస్తాను" అన్నాడు వీరభద్రం. ఏ సబ్జ క్టులో డౌట్ పడ్డాడో అందులో మార్కులు వేయించి ప్రతి సంవత్సరం అతను ప్యాసు అయ్యేలా చూశాడు. అంటే ముందుకు నడవ లేని వ్యక్తిని వెనుకనుంచి తోపుతోసి నడి పించినట్లుగా అన్నమాట.

మొత్తానికి ఆ యాసపడి ఇంజనీరింగ్ పూర్తిచేశాడు నారాయణ.

"నీ చదువుకోసం అందరికంటె ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాను. ఉద్యోగంలో ఆ డబ్బంతా సంపాదించెయ్యాలి...." అని నీతి బోధ చేశాడు వీరభద్రం.

నారాయణకు ఉద్యోగం రాలేదు. కాలేజీలో సీటు కొన్నట్లుగానే అతనికోసం ఉద్యోగం కొనేశాడు తండ్రి. అందులోనూ సివిల్ బ్రాంచి ఆయె. ఒక ఏడాదిపాటు మడి కట్టుకున్న నారాయణ అవకాశం చూసి విజృంభించేడు. తండ్రి తనమీద ఖర్చుపెట్టిన సొమ్మంతా తిరిగి పూడ్చేయత్నంలో పడ్డాడు. ఏ ప్రిన్సిపాల్ గారికి తన కాలేజీసీటు నిమిత్తం ముప్పైవేలు కట్టాడో ఆ ప్రిన్సిపాల్‌గారి కుమారుడి దగ్గర యాభై వేలు లంచం పట్టాడు. తన చదువుకు ఇప్పుడు ఏదో సార్థకత లభించినట్టుగా అనిపించ సాగింది నారాయణకి. అయిదేళ్ల తిరక్కుండా తండ్రి ఖర్చుపెట్టిన సొమ్ము తిరిగి సంపా దించి తండ్రికి ఇచ్చేసి మీసం దువ్వుకున్నాడు.

అలా అడ్డదారిలో సంపాదించడం ఒక అలవాటుగా మారినందువల్ల అతన్ని పట్టు కునేందుకు పగ్గాలు లేకుండా పోయాయి. అత నితో ఆఫీసులో మాట్లాడడానికే భయపడు తున్నారు అందరూ.


ఇప్పుడు నారాయణ లక్ష్యం ఒక్కటే. తనకు డబ్బు కొదవలేదు. తన కూతురికో, కొడుకో, ఎంత డబ్బు ఖర్చుపెట్టి అయినా ఇంజనీరింగో, డాక్టరీయో చదివించి తీరాలి అని.

కానీ భగవంతుడు ప్రజలకు మేలు చెయ్య దలిచాడో ఏమో నారాయణకు పెళ్ళయి పదే ళ్ళయినా పిల్లలులేరు.

లేకపోతే మరో నారాయణ లోకాన్ని పీడించేవాడు.

దావావా?

—మల్లిక్



## సంఘటన - 5

స్థలం : ఒక ఆఫీసరు విశ్వేశ్వర్రావుగారి యిల్లు.

పాత్రలు : విశ్వేశ్వర్రావు, భజగోవిందం, త్రినాధరావు.

"అయ్యా! ఇవి చేతులు కావు, కాళ్ళు...." అన్నాడు భజగోవిందం, విశ్వేశ్వర్రావు చేతులు పట్టుకుని.

"ఇదెక్కడి అన్యాయం అండీ! చేతుల్ని చేతులు కాదంటారు?" కంగారుపడ్డాడు విశ్వేశ్వర్రావు.

"అయ్యా! మా అబ్బాయి ఉద్యోగం సంగతి...." బ్రతిమాలుతూ అన్నాడు భజగోవిందం.

"చూడు! కాంపిటీషన్ చాలా టఫ్‌గా వుంది. ఉన్న పోస్టులు ఆరు. అరవై మందిని ఇంటర్వ్యూ చేశాం. అందులో నాల్గు పోస్టులకి ముందునుంచే కేండిడేట్లు ఫిక్స్ అయిపోయారు. ఇక మిగిలినవి రెండు. ఎవరికివి ఇవ్వాలి?" తన బాధ వెళ్ళగక్కేడు విశ్వేశ్వర్రావు.

"పరిస్థితి ఇంత ఘోరంగా వుంది కనుకనే మిమ్మల్ని ఇలా జీడిలా పట్టుకున్నాను..." అన్నాడు భజగోవిందం.

"లాభంలేదు. ఆ రెండు పోస్టులూ వేలం వేసేస్తాను. ఎవరు ఎక్కువ పాడితే వాళ్ళకే" అన్నాడు విశ్వేశ్వర్రావు నిశ్చయంగా.

"అలా చేస్తే నేను చచ్చిపోతాను. ఏదో ఒకమాట సెటిల్ చేసుకుందాం. నా సంపాదన కూడా అంతంత మాత్రం. నా కొడుక్కి నువ్వు కాకపోతే ఇంక ఎవరు ఉద్యోగం ఇప్పించగలరు?" ప్రాధేయపడ్డాడు భజగోవిందం

"ఎంత ఇస్తావు?" కాస్త మెత్తబడి అన్నాడు విశ్వేశ్వర్రావు.

"నా బ్రతుకంతా కలిసి దాచినది ఏడువేలు అందులో అయిదువేలు ఇవ్వగలను...." భజగోవిందం అన్నాడు.

"చాలా తక్కువ. పదివేలవరకూ కూడా ఒకప్పుడు ఈ ఉద్యోగం అమ్మాం. నువ్వు ఎంత తెలిసినవాడివైనా ఇంత తక్కువ ఇస్తే అన్యాయం అయిపోతాం...."

"అన్యాయంకావు. నిజానికి మెరిట్ చూసినా మావాడికి రావల్సిన ఉద్యోగం...."

"ఇంక అలా మాట్లాడకు మరి. ఆ ఏడు వేలూ ఇచ్చెయ్యి"

"సరే అలాగే కాని ... తప్పుతుందా? కాని మా వాడిని కొంచెం లంచాలు దొరికేచోట పోస్టుచెయ్యి. నీకు ఇస్తున్న ఏడువేలూ ఏదో రకంగా మరి సంపాదించుకోవాలి కదా...!" భజగోవిందం భవిష్యత్తులోకి చూస్తూ అన్నాడు

"దేవాంతకుడివయ్యా!" అన్నాడు విశ్వేశ్వర్రావు.

"కానీ మీరో....గుండెలుతీసిన మొనగాడు. వీరాధివీరుడు ..."

"సరే! ఆర్డర్లు రెండ్రోజుల్లో పంపాలి. రేపు డబ్బు సంగతి చూడు ..."

ఇంతలో త్రినాధరావు వచ్చేడు. అతనూ భజగోవిందం వచ్చిన పనిమీదే వచ్చాడు.

"నమస్కారం విశ్వేశ్వర్రావుగారూ!" అన్నాడు వస్తూనే.

సబల -సాయికృష్ణప్రసాద్





### సహకారం

రచయిత్రి సుబ్బాయమ్మను ఇంటర్వ్యూ చేస్తున్నాడు విలేకరి.

"మీ రచనలు పాఠకులకు ఎంతవరకూ సహకరిస్తాయి?" అడిగాడు.

"నిద్ర వచ్చేవరకూ...." చెప్పిందీ రచయిత్రి సుబ్బాయమ్మ.

- ఐ. ఎ. సికిందర్ బాబు (రాజమండ్రి)

తిన్నగా విషయంలోకి వచ్చేశాడు విశ్వేశ్వరావు

"నీకు ఫోన్‌లో ఆరువేలని చెప్పానుగానీ, ఇదిగో ఈయన పదివేలు ఇస్తానంటున్నాడు. కాబట్టి నీ పని కానట్లే ..." అన్నాడు త్రినాధరావుతో.

బిక్కమొహం వేశాడు త్రినాధరావు.

"మీరు ఎవరోకానీ నా పొట్ట కొట్టారండీ! మావాడి ఉద్యోగానికి ఆరువేలకన్నా ఖర్చు పెట్టలేను" అన్నాడు భజగోవిందంవైపు చూసి.

అనుకోకుండా తిరిగిన కథలోని మలుపుకు ఆశ్చర్యపోయాడు భజగోవిందం.

"ఒక పనిచెయ్యి త్రినాధరావూ! ఒక పోస్టు పదివేలకూ, ఇంకొకటి ఆరువేలకూ ఇవ్వడం అన్యాయం. నువ్వు తెలిసినవాడివి కనుక ఎనిమిదివేలు ఇచ్చెయ్యి. మీ యిద్దరి అబ్బాయిల పేరా రేపే ఆర్డర్లు తీస్తాను" అన్నాడు విశ్వేశ్వర్రావు.

అయిదు నిమిషాలు ఆలోచించి "సరే" అని వెళ్ళిపోయాడు త్రినాధరావు.

"అదంతా ఒక అంతర్నాటకం. నువ్వు ఏడువేలు ఇయ్యి చాలు" అన్నాడు విశ్వేశ్వర్రావు భజగోవిందంతో.

ఈ అయిదు సంఘటనలూ చూపించి శ్రీకృష్ణుడు గోవుల ఆత్మలతో తిరిగివచ్చాడు. ఆత్మల్ని గోవుల్లో ప్రవేశపెట్టాడు. ఆ తర్వాత శ్రీకృష్ణుడు అన్నాడు.

"చూశారా! మానవులు ఎంత నీచులుగా మారారో! తాము చేస్తున్నపనికి న్యాయంగా జీతం వస్తున్నా ఇంకా డబ్బుకి ఆశపడి లంచంగా మేస్తున్నారు. ఆ లంచం పరేమీ కాదు. గడ్డి. ఒకరు వందరూపాయలు లంచం తీసుకున్నాడనుకో. ఆ వంద రూపాయలు

విలువగల గడ్డి ఆ మనిషి తిన్నాడన్న మాట. అంతగడ్డి మీ కోటాలోంచి మాయం అయి పోయిందన్నమాట. అందుకే ఈ గడ్డికి కొరత ఈ రైల్వే కండక్టరు, పోలయ్య, సుబ్రమణ్యం రంగడు, డాక్టరు, శోభనాద్రి, నారాయణ, విశ్వేశ్వర్రావులు కేవలం ఒక ఉదాహరణ ఇలాంటి వాళ్ళు ఇంకా ఎందరు ఉన్నారో లెక్కలేదు. ఏటా ఎన్ని లక్షల రూపాయలు ఇలా లంచం రూపంలో పోతోందో చెప్పలేం అంత విలువైన గడ్డి మీ కోటాలోంచి మాయం అయిపోతోంది. లంచం తిన్నానని అనుకునే మనిషికి అది గడ్డిఅని తెలియదు ...."

"ఇలాంటి వాళ్ళని శిక్షించకూడదూ! ఇతర యుగాల్లో రాక్షసులను చంపడాన్కి ఎన్నో అవతారాలు ఎత్తావు. ఇప్పుడు కూడా ఏదో అవతారం ఎత్తి ఈ దుష్టుల్ని సంహరించు మాకు గడ్డి కొరత లేకుండా చెయ్యి...." అన్నాడు రాముడు.

"ఈ కలియుగంలో అవతారం ఎత్తి లాభం లేదు. అంతా అన్యాయం, కుళ్ళు, ఘోరం, అక్రమం, దౌర్జన్యంతో నిండివున్న ఈ యుగంలో నేను అవతారంఎత్తినా ఆ కారణం మర్చిపోయి నేనూ అలాగే ప్రవర్తించే అవకాశం వుంది. ఎందుకంటే ఇప్పుడు న్యాయం పాలుకంటె అన్యాయం పాలు ఎక్కువ వుంది. ఇతర యుగాల్లో అలా కాదు మంచితనం కొంత మిగిలివుండేది. అందుకే అవతారం ఎత్తినా ఫలం దక్కేది...." చిరునవ్వు నవ్వాడు.

"కానీ ఈ సమస్యకు పరిష్కారం లేకపోతే మేం అన్యాయం అయిపోతాం స్వామీ! ఏదో ఒక దారి చూపండి ..." దీనంగా అన్నాడు భీముడు.

చిరునవ్వు నవ్వేడు శ్రీకృష్ణుడు అభయం ఇచ్చినట్లు చెయ్యి పైకి ఎత్తాడు.

"విచారించకండి మీ నోటికూడు ధ్వంసం చేస్తున్న ఈ నీచ మానవులపై మీరే యుద్ధం చెయ్యండి. మొత్తం గో సంపద అంతకీ ఒక వరం ప్రసాదిస్తున్నాను. ఒక మనిషిని చూడగానే అతను లంచం తినేవాడు అవునో కాదో గుర్తించగలరు అలా లంచం తినే వ్యక్తి అయితే అతన్ని మీ కొమ్ములతో పొడిచి చంపెయ్యండి. గెలుపుమీదే అయ్యే రకంగా కూడా వరం ఇస్తున్నాను. ఈ రకంగా మీరు యుద్ధం చెయ్యడం మొదలుపెడితే లోకంలో లంచం తినే వ్యక్తులు నశిస్తూపోతారు. మీకు గడ్డి కొరత వుండదు. ఏమంటారు?"

"చాలా బాగుంది. ఈ వరం ఇచ్చేకా చూడండి. లంచగొండులు ఎక్కడవున్నా వారిని వెతికి వెతికి మా వాడి కొమ్ములతో పొడిచి చంపి ఇటు మా ఆహార సమస్య లేకుండానూ అటు భూదేవికి పాపుల బరువు లేకుండానూ చేస్తాం...." అన్నాడు రాముడు ఆవేశంగా. రాముడి ఆవేశం చూసి నవ్వుకున్నాడు శ్రీకృష్ణుడు.

"తథాస్తు. క్రూర మానవుల్ని చంపుతున్నందుకు చింతించకండి. చంపుతున్నది మీరు కాదు. చచ్చేది వాళ్ళుకాదు. అంతా నేనే చేయిస్తున్నాను. ఈ జగతిని నేనేనడిపిస్తునాను నీ కర్తవ్యం నువ్వు చెయ్యి ఫలితం నాకు వదులు. నేను మీకు ఇచ్చిన ఈ వరం రేపు ఉదయం నుంచీ వస్తుంది మీకు. లంచ గొండులను నాశనం చెయ్యండి. కర్మణ్యేవాధి కారస్తే..." అంటూ భగవద్గీత పోజులో నిలబడ్డాడు శ్రీకృష్ణుడు

"ధన్యోస్మి ...." అని వెనుకకు తిరిగాయి పశువులు.

* * *

ఆవో, గేదో కొమ్ములతో కడుపులో పొడిచినట్లయింది. కడుపులో ఒక్కసారి నొప్పి కలగడంతో మెళకువ వచ్చింది. నా పక్కలో పడుకున్న చిన్న అమ్మాయి తన మోకాళ్ళతో నా కడుపులో తన్నింది. అందుకే నిద్ర భంగమైంది.

అయితే ... ఇంతసేపూ ఈ శ్రీకృష్ణుడు, ఆవులు - ఇదంతా కల అన్నమాట! ఆ కల నిజమైతే? వేరే భగవంతుడి అవసరం లేకుండా దుష్టశిక్షణ జరిగిపోతుంది. అంతేకదా

ఈ కల నాకు సరిఅయిన సమయంలో వచ్చింది. నాలో పరివర్తన కలిగించడానికే వచ్చింది. ఇరవై యేళ్ళుగా ఈ ఉద్యోగం చేస్తున్నా, లంచం తినే అవకాశం వున్నా అందుకు ఇష్టంలేని నేను నీతిగా ఇన్నాళ్ళు బ్రతికాను. కానీ మా ఆవిడకు ఈమధ్య వంట్లో బాగోలేకపోవడం, ఆర్థిక ఇబ్బందుల వల్ల లంచం తీసుకుని అయినా పబ్బం గడపాలని నిశ్చయించుకున్నాను. నిన్ననే ఒక పార్టీని పనిచేసి పెట్టడానికి అయిదొందలు లంచం అడిగాను. రేపు తెచ్చి ఇస్తానన్నాడు బహుశా ఇన్నాళ్ళు నీతిగా బ్రతికిన నన్ను తప్పుదారి పట్టించకూడదని, నా పవిత్రత మంట కలవకూడదనీ ఈ కల వచ్చిందనుకుంటాను.

నిజమే! నేను నిజాయితీగా బ్రతుకుతాను. ఆవులచేత పొడిపించుకుని చావను. ఆ గతి పోలయ్య, సుబ్రమణ్యంలాంటివాళ్ళకే.

"భగవంతుడా తప్పు దారిలో పోబోతున్న నాకు కళ్ళు తెరిపించి, సన్మార్గంలో నడిచే అవకాశం ప్రసాదించినందుకు కృతజ్ఞతలు. చెడ్డదారిలో పోవాలన్న నా పాడు ఆలోచనలకు నన్ను మన్నించు ప్రభూ!" అనుకున్నాను

మంచంపక్కన పెట్టిన మరచెంబులో నీళ్ళు తాగి పడుకున్నాను.

"అతను రేపు అయిదొందలూ తెస్తాడు. వద్దని చెప్పాలి. తెమ్మని చెప్పినందుకు మన్నించమని అడగాలి. అతని పని చేసి పెట్టాలి" అని అనుకున్నాను. ఆ తర్వాత నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నాను ✱

అర్థమైంది!

—మల్లిక్

